ఆకాశవాణి : : హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 17.05.2024 సమయం: 12:30 గంటలు

ముఖ్యాంశాలు

1. సార్వత్రిక ఎన్నికల మిగిలిన విడతల పోలింగ్ కి, దేశ వ్యాప్తంగా రాజకీయ పార్టీల సీనియర్ నేతలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. చివరి దశ పోలింగ్ కి నామినేషన్ల ఉపసంహరణకి ఈ రోజు తుది గడువు.

2. మధుమేహం, గుండె జబ్బుల వంటి వాటికి ఉపయోగించే 41 ఔషధాల ధరలను ప్రభుత్వం తగ్గించింది.

3. భౌగోళిక హైడ్రోజన్ రంగంలో మన దేశం నాయకత్వ పాత్ర పోషిస్తుందని పునర్వినియోగ ఇంధన శాఖ కార్యదర్శి భూపేందర్ భల్లా నెదర్లాండ్స్ లో అంతర్జాతీయ హైడ్రోజన్ సదస్సులో చెప్పారు.

4. నైరుతి ఋతు పవనాలు ఇంకో మూడు రోజుల్లో అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలో వ్యాపిస్తాయని వాతావరణ శాఖ చెప్పింది.

## COMPAIGNS

ప్రముఖ రాజకీయ పార్టీ నేతలు దేశవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించడంతో , మిగతా విడతల్లో జరిగే లోక్ సభ ఎన్నికలకు ప్రచారం జోరందుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , ముంబై దక్షిణమధ్య లోక్ సభ నియోజకవర్గంలో ర్యాలీలో పాల్గొంటారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , మ హారాష్ట్ర ముంబైలో ఇండియా కూటమి నిర్వహించే బహిరంగ సభలో మాట్లాడతారు.

సీనియర్ బిజెపి నాయకుడు , కేంద్రమంత్రి అమిత్ షా .. ఉత్తరప్రదేశ్, ఒడిశా, జార్ఖండ్ లలో ప్రచారంలో పాల్గొంటారు. ఉత్తరప్రదేశ్లోని అమేటి లోక్ సభ నియోజకవర్గంలో ర్యాలీలో పాల్గొన్న తర్వాత , జార్ఖండ్, రాంచి లోక్సభ నియోజకవర్గంలో రోడ్ షోలో మాట్లాడతారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ , పంజాబ్ అమృత్ సర్ లో ప్రచారం నిర్వహిస్తారు . అస్సాం ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వశర్మ నాలుగు బహిరంగ సభల్లో పాల్గొంటారు. ఇండియా కూటమి ముంబైలోని బాంద్రాకుర్లా కాంప్లెక్స్ గ్రౌండ్లో ర్యాలీ నిర్వహిస్తోంది. ఈ ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ , సీనియర్ నాయకుడు శరద్ పవార్, మిగతా నేతలు పాల్గొంటారు.(NSD)

## NOMINATIONS LAST DAY

ఏడవ విడత లో క్ స భ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణకు ఈరోజు చివరి తేదీ. కాగా ఏడు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలోని 57 లోక్ స భ నియోజకవర్గాల్లో ఈ విడతలో ఎన్నికలు జరుగనున్నాయి. ఏడవ విడత ఎన్నికలు వచ్చే నెల ఒకటవ తేదీన జరుగుతాయి. ఉత్తరప్రదేశ్ , పంజాబ్ లో చెరో 13 స్థానాలు, పశ్చిమ బెంగాల్లో 9, బీహార్ లో 8, ఒడిశాలో 6, హిమాచల్ ప్రదేశ్ 4, ఝార్ఖండ్ లో 3, చండీగఢ్ లో 1 స్థానంలో ఎన్నికలు జరుగనున్నాయి. ఓట్ల లెక్కింపు వచ్చే నెల 4వ తేదీన జరుగుతుంది. (NSD)

## MODI

లోక్ సభ ఎన్నికల మిగతా విడతలకు ప్రచారం ఊపందుకుంది. ఓట్లను ఆకర్షించుకునేందుకు ప్రముఖ ప్రచారకర్తలు.. ఉత్తరప్రదేశ్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రధానమంత్రి , సీనియర్ బీజేపీ నాయకుడు నరేంద్ర మోదీ.. మోదీకీ గ్యారెంటీ.. గ్యారెంటీ సిఏఏ అనేది మంచి ఉదాహరణ అని, బిజెపి.. వాగ్దానాలు అన్నింటిని పూర్తి చేసిందని అన్నారు. (NSD)

## MAHAKUTAMI

లోక్ సభ ఎన్నికల్లో భాగంగా మహాకూటమిలో ఆర్జేడి కాంగ్రెస్ వికాస్ శీల్ ఇంసాన్ పార్టీ, ఇతర పార్టీల రాజకీయ నాయకులు , వివిధ పార్లమెంట్ నియోజకవర్గాలలో ప్రచారం నిర్వహించారు. మధుబనీలో ఆర్జేడీఅభ్యర్థికి మద్దతుగా నిర్వహించిన బహిరంగ సభలో , ఆ

పార్టీ నాయకుడు తేజస్వి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ .. NDA ప్రభుత్వం కేంద్రంలోని రాష్ట్రంలో పరిపాలనలో ఉన్న ఎన్నో ఏళ్ల నుంచి పరిపాలనలో ఉన్న వలస , నిరుద్యోగం సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. మరోవైపు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే ఈరోజు తమ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడుతూ .. నాసిక్ లో క స భ నియోజకవర్గాన్ని తమ పార్టీ అత్యధిక మార్జిన్ తో ఈసారి కూడా కైవసం చేసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర .. ఫ్యాడినరీస్ మన్మాడ్ లో , బిజెపి అభ్యర్థి డాక్టర్ భారతి పవర్ కు మద్దతుగా నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బ్రాడ్ గేజ్ రైలు మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం కేంద్రం 22 వేల కోట్లు కేటాయించిందని భవిష్యత్తులో మన్మాడ్ బైపాస్ ప్రాజెక్టు పై చర్చిస్తామన్నారు. (NSD)

**MEDICINES**

సాధారణ వినియోగంలో ఉండే 41 రకాల ఔషధాల ధరలను ప్రభుత్వం తగ్గించింది మధుమేహం , హృద్రోగం, కాలేయానికి సంబంధించిన వ్యాధులకు .. సాధారణంగా ఈ మందులను వాడుతుంటారు. జాతీయ ఔషధ ధ రల ప్రాధికార సంస్థ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు . ప్రజలకు అందుబాటు ధరల్లో నిత్యవసర ఔషధాలు ఉండేలాగా ధరలను నిర్ధారించాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. తగ్గించిన ధరల గురించిన సమాచారాన్ని డీలర్లకు స్టాక్ లకు తక్షణం అందించాలని ఫార్మా కంపెనీలను ప్రభుత్వం ఆదేశించింది. (NSD)

**HYDROZEN**

భౌగోళిక హైడ్రోజన్ అర్థ వ్యవస్థలో భారత్ కీలక పాత్ర పోషించాలని కృత నిశ్చయంతో ఉందని , నూతన పునర్వినియోగ ఇంధన శాఖ కార్యదర్శి భూపేందర్ సింగ్ భల్లా చెప్పారు. డ్యామ్ లో నిన్న ప్రపంచ హైడ్రోజన్ శిఖరాగ్ర సదస్సులో ఆయన.. గ్రీన్ హైడ్రోజన్ కు తగు స్థాయిలో మార్కెట్ డిమాండ్ మద్దతు ఉంటే కనుక ఉత్పత్తి సామర్థ్యాన్ని ఏ స్థాయికి అయినా పెంచేందుకు భారత్ అవసరమైన చర్యలు తీసుకోగలరని ప్రతినిధులకు హామీ ఇచ్చారు. పునర్వినియోగ ఇం ధనాన్ని చౌక ధరలలో అందించే విషయంలో, భారత్ బౌగోళికంగా నాయకత్వ స్థానంలో ఉందని చెబుతూ ఆయన .. మనదేశంలో పునర్వినియోగం అతి తక్కువ ధరలకు లభిస్తుందని చెప్పారు . సమీకృత గ్రిడ్ మౌలిక సదుపాయాల

కారణంగా పునర్వినియోగ ఇంధన వనరులను జాతీయ ఇంధనగ్రేడ్లో సులువుగా చేర్చగలుగుతున్నామని ఆయన తెలియజే శారు. ఈ సమీకృత గ్రిడ్ వల్ల స్థిరత్వం విశ్వసనీయతతో పాటు వ్యూహాత్మకంగా పునర్వినియోగ ఇంధన కర్మాగారలను నిర్మించగలుగుతున్నామని , దానివల్ల రవాణా చేయవలసిన దూరం హైడ్రోజన్ నిల్వ ప్రదేశాలు ఎక్కువ అవసరం లేకుండా , సామర్థ్యం గరిష్ట స్థాయికి చేరుకుంటుందని ఆయన చెప్పారు . భారత్లో అత్యంత నైపుణ్యంతో కూడుకున్న ఇంజనీర్లు భారీ సంఖ్యలో ఉండడంతో.. పునర్వినియోగ ఇంధనం గ్రీన్ హైడ్రోజన్ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడం వీలుపడుతోందని కూడా తెలియచేశారు. మనదేశంలో పునర్వినియోగ ఇం ధన వనరుల ద్వారా ఇం ధనం డిమాండ్ 2030 నాటికి 50 శాతానికి పెరుగుతుందని, నూతన వనరుల ద్వారా విద్యుత్ ఉత్పాదన సామర్థ్యా న్ని కూడా లక్ష్యాలకు అనుగుణంగా పెంచుతామని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం మన దేశంలో ఉన్న విద్యుత్ ఉత్పాదన సామర్థ్యంలో సుమారు 43% నూతన సంప్రదాయేతర వనరుల నుంచి వస్తుందని ఆయన తెలియజేశారు. (NSD)

## WEATHER

రానున్న నాలుగు రోజులపాటు వాయువ్య భారతదేశం బీహార్లో తీవ్రమైన వేసవి వేడి నెలకొంటుందని , భారత వాతావరణ తెలియజే సింది. పశ్చిమ రాజస్థాన్ పంజాబ్ హర్యానా ఢిల్లీలో కూడా ఈనెల 20వ తేదీ వరకు వేసవి వేడి కొనసాగుతుంది . రేపటి వరకు తూర్పు మధ్య భారతదేశంలో కూడా వేడి తీవ్రంగా ఉంటుంది. ఈనెల 22వ తేదీ వరకు దక్షిణ భారతదేశంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, తమిళనాడు పుదుచ్చేరి , కర్ణాటక , కేరళ ప్రాంతాల్లో ఈరోజు వర్షాలు కురుస్తాయని తెలుస్తోంది. తూర్పు భారతదేశంలో అరుణాచల్ ప్రదేశ్ , సిక్కిం , అస్సాం , మేఘాలయలో కూడా రానున్న కొద్దిరోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయి . నైరుతి రుతుపవనాలు దక్షిణ అండమాన్ సముద్రంలోకి బెంగాల్ ఆగ్నేయ ప్రాంతంలోకి ముందుకు సాగుతాయని తెలియజేసింది. (NSD)

## TELECOM

సెమీ కండక్టర్ తయారీ టెలికాం సేవల రంగంలో భారత్ బౌగోళిక కేంద్రంగా ఆవిర్భవిం చిందని.. రైల్వేలు, కమ్యూనికేషన్లు , ఐటీశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు . రానున్న సంవత్సరాల్లో ఈ

రంగాల్లో పెను మార్పులు వస్తాయని ఆయన తెలియచే     శారు. ముంబైలో ఈరోజు వికర్స్ భారత్ అంబాసిడర్ కార్యక్రమంలో మాట్లాడుతూ వైష్ణవ్   .. ఒక దశబ్ద కాలంలో మొబైల్ ఫోన్ల      ను 98% దిగుమతి చేసుకున్న భారతదేశం.. ఇప్పుడు 99% మొబైల్ ఫోన్ లను మేడ్ ఇన్ ఇండియా పథకం కింద మన దేశం నుండి తయారుచేస్తుందని చెప్పారు   . దేశంలో  5జీ నెట్వర్క్ విస్తారంగా వేగంగా పెరుగుతోందని అంటూ , ప్రపంచంలోనే అతివేగవంతమైన  5జీ నెట్వర్క్ ను .. దేశీయంగా తయారు చేసిన పరికరాలతో అమల్లోకి తీసుకొచ్చామని ఆయన చెప్పారు . 2022లో అక్టోబర్ లో భారత్లో  5జీ సేవలు ప్రారంభం కాగా, అప్పటి నుంచి దేశవ్యాప్తంగా నాలుగు లక్షల  35వేల 5జీ టవర్లు ఏర్పాటు చేశారు. 5జీ వ్యవస్థలకు అవసరమైన సామగ్రిలో దాదాపు     8% భారత్ లో తయారైనట్లు కూడా అశ్విని వైష్ణవ్ చెప్పారు. రైల్వేశాఖలో పరివర్తనం గురించి మాట్లాడుతూ ఆయన   .. ప్రస్తుతం రోజుకి నాలుగు కిలోమీటర్ల మేరకు రైలు పట్టాల నిర్మాణం జరుగుతోందని , గత ఆర్థిక సంవత్సరంలో 5300 కిలోమీటర్ల రైల్వే లైన్ ను భారత నిర్మించిందని , స్విట్జర్లాండ్ లో ఉన్న మొత్తం రైల్వే నెట్వర్క్ కేవలం మనం ఒక ఏడాదిలో నిర్మించిన రైల్వే నెట్వర్క్ పొడవు సమానమని ఆయన చెప్పారు. గత ప దేళ్లలో 44 వేల కిలోమీటర్ల రైలు పట్టాల విద్యుదీకరణ జరిగిందని , అంతకుముందు 60 ఏళ్లలో కేవలం 20 కిలోమీటర్ల విద్యుదీకరణ మాత్రమే చేస్తారని అశ్విని వైష్ణవ్ తెలియజేశారు. రైల్వేశాఖను మన దేశానికి అత్యంత కీలకమైన చోదక శక్తిగా రూపొందించాలని , ప్రభుత్వ నిశ్చయాన్ని ప్రతిఫలిస్తూ.. వందే భారత్ బులెట్లను పట్టాలెక్కిఇస్తున్నామని ఆయన తెలియచేశారు. (NSD)

## Telecommunication

ప్రపంచ టెలికమ్యూనికేషన్స్ సమాచార సొసైటీ దినోత్సవాన్ని ఈ రోజు జరుపుకుంటున్నారు. ఇంటర్నెట్, సమాచార సాంకేతిక పరిజ్ఞానాలను.. సమాజంలో అర్థవ్యవస్థలో వివిధ ఉపయోగాల కోసం ప్రవేశపెట్టే విషయమై అవగాహన పెంచేందుకు ఈ దినోత్సవం జరుపుకుంటారు. ఈ రోజు మన దేశంలో పౌరులను , సాధికారులను చేసేందుకు జరుపుతున్న అసాధారణమైన ప్రస్థానం గురించి అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. (NSD)